
ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక




పాఠకులకు, ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ప్రభాత ఉదయం శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు. నేడు మా కార్యాలయానికి సెలవు. కావున బుధవారం సంచిక వెలువడదు. పునఃదర్శనం గురువారం
-ఎం.దామోదర్ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్, ప్రభాత ఉదయం

సంపుటి: 1 | సంచిక: 364 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 9 ఏప్రిల్ 024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

# కొడంగల్‌పై కుట్ర

## నన్ను కిందపడేయాలని చూస్తున్నారు

### సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

### మండలాల వారీగా కాంగ్రెస్ నేతలతో సీఎం సమీక్ష

హైదరాబాద్, ఏప్రిల్ 8 (ప్రభాత ఉదయం): కొడంగల్‌లో తనని కింద పడేయాలని కొన్ని శక్తులు కుట్రలు పన్నుతున్నాయని.. 75 ఏళ్లలో కొడంగల్‌కు ఎవరూ చేయని అభివృద్ధి చేశానన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కొడంగల్ పర్యటనలో ఉన్న ఆయన సోమవారం సాయంత్రం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కొడంగల్‌కు తాను మెడికల్ కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజ్, వెటర్నరీ కాలేజ్ తీసుకొచ్చానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కరువు ప్రాంతంగా ఉన్న కొడంగల్ ప్రాంతాన్ని 4 వేల కోట్ల రూపాయలతో నారాయణపేట్- కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టును తీసుకొచ్చానని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకొచ్చారా అని బీజేపీ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణను సీఎం ప్రశ్నించారు. కొడంగల్ ను అభివృద్ధి చేయనీయొద్దని డీకే అరుణ కుట్ర చేస్తున్నారన్నారు."అసలు కాంగ్రెస్ పార్టీని ఎందుకు ఓడించాలి. ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకా? రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చినందుకా? 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నందుకా? ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నందుకా?" అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.పదేండ్లల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం కొడంగల్ లో ఏ ఒక్కరికైనా డబుల్ బెడ్రూం ఇచ్చిందా అని సీఎం ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని స్పష్టం చేశారు.ఓట్ల కోసం మతాల మధ్య గొడవలు పెట్టాలని కొందరు ప్రయత్నిస్తున్నారని.. పదేండ్లు ప్రధానిగా ఉన్న మోదీ ఈ ప్రాంతానికి ఏం చేశారని ప్రశ్నించారు. పదేండ్లు ప్రధానిగా ఉన్న మోదీ మళ్లీ ఓటేస్తే చంద్రమండలానికి రాజవుతారా అని మండిపడ్డారు."మనల్ని దెబ్బ తీయడానికి పన్నాగాలు పన్నుతున్నారు. ఇది రేవంత్ రెడ్డిని దెబ్బతీయడం కాదు.. కొడంగల్ అభివృద్ధిని దెబ్బతీయడం. నేను ఎక్కడున్నా నా గుండె చప్పుడు కొడంగల్ మాత్రమే. కొడంగల్‌ను దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం. నాతో కొట్లాడే హక్కు మీకుంది. పట్టు పట్టి పని చేయించుకునే అధికారం మీకుంది. రాష్ట్రానికే నాయకత్వం వహించే అవకాశం మనకు సోనియమ్మ


..మిగతా 2లో



## సీఎం రేవంత్ రెడ్డికి తప్పిన ప్రమాదం.. పేలిన కాన్వాయ్ కారు టైరు



హైదరాబాద్, ఏప్రిల్ 8(ప్రభాత ఉదయం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రమాదం తప్పింది. రేవంత్ కాన్వాయ్‌లోని ల్యాండ్ క్రూజర్ కారునం టైర్ పంక్చర్ అయి ఒక్కసారిగా పేలింది. దీంతో కారు సడెన్‌గా ఆగిపోయింది. హైదరాబాద్ నుంచి కొడంగల్ వెళ్లే సమయంలో వికారాబాద్ జిల్లా మన్నెగూడా వద్ద ఈ ఘటన జరిగింది. టైర్ పేలడంతో అందరూ భయంతో ఉలిక్కిపడ్డారు. వెంటనే వాహనాల నుంచి బయటకు వచ్చారు. కాన్వాయ్‌లో వెళ్తున్న నాయకులకు ఎలాంటి ప్రమాదం సంభవించకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం పేలిన టైర్లు రిపేర్ చేయడంతో మళ్లీ కొడంగల్‌కు బయలు దేరారు.




పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పి రత్నాకరరావును సన్మానిస్తున్న ఇంజనీర్ అసోసియేషన్ సభ్యులు

## ఆల్ ఇండియా పవర్ ఇంజనీర్స్ ఫెడరేషన్ నూతన ప్రధాన కార్యదర్శిగా పి రత్నాకర్ రావు

### మూడవ సారి జాతీయ ప్రధాన కార్యదర్శిగా పీసర రత్నాకర్ రావు

హైదరాబాద్, ఏప్రిల్ 8(ప్రభాత ఉదయం) ఆల్ ఇండియా పవర్ ఇంజనీర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా పి రత్నాకర్ రావు ఎన్నికయ్యారు. ఆల్ ఇండియా పవర్ ఇంజనీర్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో ఎన్నికలు జరిగాయి. జాతీయ పవర్ ఇంజనీర్స్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పి రత్నాకరావును హైదరాబాదులోని జూబ్లీ క్లబ్ లో ఘనంగా సన్మానించారు. గతనెల 16న చెన్నైలో జరిగిన ఆల్ ఇండియా పవర్ ఇంజనీర్ ఫెడరేషన్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ లో 23 రాష్టాలకు సంబందించిన విద్యుత్ ఇంజినీర్ల సంఘాలు పాల్గొని 2024-27 కాలానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట అధ్యక్షుడిగా ఉన్న పి. రత్నాకర్ రావు వరుసగా ఆల్ ఇండియా పవర్ ఇంజనీర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి మూడోసారి ఏకగ్రీవం గా ఎన్నికైయ్యారు. ఇది దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్టాల అధ్యక్షులు , ప్రధాన కార్యదర్శుల ఆద్వర్యంలో జరిగిన ఎన్నికల్లో తెలంగాణా రాష్టానికి , విద్యుత్ ఉద్యోగులందరికీ లభించిన గౌరవంగా భావిస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక, ఉద్యోగ వ్యతిరేక విద్యుత్ సవరణ బిల్లును గత పది సంవత్సరాల నుండి దిగ్విజయంగా అడ్డుకోవడంలో ఏఐపిఈఎఫ్ లో రత్నాకర్ రావు ప్రధాన భూమికని నిర్వహించారు. ఏఐపిఈఎఫ్ కు చైర్మన్ గా ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శైలేంద్ర దూబే వరుసగా మూడోసారి ఎన్నికయ్యారు.అదే విధంగా తెలంగాణ రాష్టం నుండి సదరన్ రీజియన్ అడిషనల్ సెక్రటరీ జనరల్ గా ఎం శివ శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి శ్రీనాథ్ రెడ్డి, సెక్రటరీగా పరికి సదానందం , జాయింట్ సెక్రటరీలు గా మంగీలాల్, జనప్రియ,వెంకట నారాయణ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ లు గా అంజయ్య, రమణరావు, పీవీరావు, వరప్రసాద్ రావు, విద్యాసాగర్ లు ఎన్నికైయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఘన సన్మానం చేసారు. ఆల్ ఇండియా పవర్ ఇంజనీర్స్

..మిగతా 2లో




జలమండలి కార్యాలయంలో మంచినీటిపై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం దాన కిషోర్

## జలాశయాల్లో నగర ప్రజలకు సరిపడా సమృద్ధి నీరు

### మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్

### వేసవిలో నీటి సరఫరా కోసం ప్రత్యేక ఏర్పాట్లు

### తాగునీటిపై సమీక్ష సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 8 (ప్రభాత ఉదయం): నగరంలో తాగునీటి సరఫరా పరిస్థితిపై పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. దానకిశోర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఈ సమావేశానికి బోర్డు ఉన్నతాధికారులు హాజరయ్యారు. పురపాలక సంఘం ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ మాట్లాడుతూ.. ఈ ఏడాది నగరంలో భూగర్భ జలాలు తగ్గడంతో ట్యాంకర్ వాటర్ కు డిమాండ్ ఏర్పడిందన్నారు. అందుకు తగ్గట్లుగానే నీరు సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో తాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా.. ఎమర్జెన్సీ పంపింగ్ కోసం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆయా రిజర్వాయర్లలో కూడా సమృద్ధిగా తాగునీటి లభ్యత ఉందని.. అందువల్ల ప్రజలెవరూ ఆందోళ పడాల్సిన అవ సరం లేదని వివరించారు. ఇప్పటికే గతం కంటే ఈ సారి అదనంగా 100 ఎంఎల్డీల నీరు సరఫరా చేస్తున్నామన్నారు. అవసరమైతే మరో 100 ఎంఎల్డీల నీరు సరఫరా చేసేందుకు జలమండలి సిద్ధంగా ఉందని వెల్లడించారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది మొదటి 3 నెలల్లోనే అదనంగా 10 వేల మంది వినియోగదారులు ట్యాంకర్లు బుక్ చేసుకున్నట్లు తెలిపారు. గత సంవత్సరంలో సగటు ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా 12 గా ఉంటే.. ఈ ఏడాది అది 20కి పెరిగిందన్నారు. వినియోగదారుల నుంచి డిమాండ్ ఎదుర్కొనేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో రోజుకు

..మిగతా 2లో

## పేదల హక్కులను హరించిన కాంగ్రెస్

### గత పదేళ్లలో దేశం దూసుకుపోతుంది

### చత్తీస్‌గడ్ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ



చత్తీస్‌గడ్, ఏప్రిల్ 8 (ప్రభాత ఉదయం): మావోయిస్టుల కంచుకోట బస్తరలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ప్రధాని నరేంద్ర మోదీ. చత్తీస్‌గడ్‌లో గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొమ్మును లూటీ చేసిందని ఆరోపించారు మోదీ. తాను అవినీతిపై యుద్ధం ప్రకటిస్తే విపక్షాలు మోదీ గ్యారంటీలపై విషం చిమ్ముతున్నాయని మండిపడ్డారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా అవినీతిని అంతం చేస్తానని అన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో జరిగిన విజయ్ సంకల్ప్ శంఖనాద్ మహారాలీలో ప్రసంగించిన ప్రధాని మోదీ కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. పేదల గురించి కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ నేతలు పేదల హక్కులను లాక్కున్నారని

..మిగతా 2లో

## ప్రజలకు శ్రీ క్రోధి నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి సబితా రెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 8(ప్రభాత ఉదయం) మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు పి సబితా ఇంద్రారెడ్డి ప్రజలకు శ్రీ క్రోధి నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి సబితా రెడ్డి మాట్లాడుతూ... తెలుగు ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఉగాది పండుగను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని అన్నారు. ఈ నూతన తెలుగు సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలు ఆరోగ్య ఐశ్వర్యాలతో జీవించాలని సబితా రెడ్డి ఆకాంక్షించారు.

## పదేళ్లకు ముందు దేశంలో ఉగ్రవాదం, మత కల్లోలాలు



### అభివృద్ధి కోసం ఓటెయ్యండి

### మూడో సారి ప్రధానిగా మోడీ ప్రమాణ స్వీకారం చేస్తారు


### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 8 (ప్రభాత ఉదయం): జూన్ 8 లేదా 9న మూడో సారి ప్రధానిగా మోడీ ప్రమాణ స్వీకారం చేస్తారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. దేశం కోసం ఓటెయ్యండి.. అభివృద్ధి కోసం ఓటెయ్యండి అంటూ ప్రజలకు ఆయన సూచించారు. భారత దేశ గౌరవాన్ని పెంచడం కోసం ఓటెయ్యాలన్నారు. మోడీ ప్రధాని అయ్యేవరకు దేశం ఎలా ఉండేది.? ఆలోచించాలన్నారు. మోడీ వచ్చాక దేశం ఎలా అభివృద్ధి చెందిందో ఆలోచించాలని పేర్కొన్నారు. పదేళ్లకు ముందు దేశంలో ఉగ్రవాదం, మత కల్లోలాలు

..మిగతా 2లో

### ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠాను పట్టుకుని రూ.36,14,918/- లను స్వాధీనం చేసుకున్న

# సైబరాబాద్ రాజేంద్రనగర్ ఎస్ఓటి టీమ్



పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు



మొగిలిగిద్ద రామకృష్ణ గౌడ్



మొగిలిగిద్ద ఉపేందర్ గౌడ్



తలారి శ్రీనివాస్



బండి వినయ్ కుమార్

బుద్వేల్, ఏప్రిల్8(ప్రభాత ఉదయం): ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడుతున్న ఓ ముఠాను రామచంద్రపురంలో ఆదివారం రాత్రి రాజేంద్రనగర్ ఎస్ ఓ టి పోలీసులు అరెస్టు చేశారు . వాది నుంచి రూ. 36, 14, 918 లను స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. రామచంద్రాపురం ప్రాంతం లో రామకృష్ణా గౌడ్, ఉపేందర్ గౌడ్ అనే ఇద్దరు యువకులు క్రికెట్ ఆన్లైన్ బెట్టింగ్ పాల్పడుతున్నట్లు వచ్చిన సమాచారముతో వారిని ఆదివారం రాత్రి పట్టుకుని విచారించారు. వారు నైన్ 7777 అనే యాప్ ద్వారా తెలిసిన పంటర్స్ ద్వారా ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్ నడుపుతున్నట్లు నిర్ధారణ అయింది. వారి మొబైల్ ఫోన్ లోని యాప్ పరిశీలించగా మొత్తం 42 పంటెర్స్ పాల్గొన్నారని తెలిసింది. ఆన్ లైన్ బెట్టింగ్ కు కనెక్ట్ అయిన 5 బ్యాంక్ అకౌంట్స్ లలో ఉన్న రూ. 18,40,997/- ఫ్రీజ్ చేశారు. మొత్తం రూ 36,14,918ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మొగిలిగిద్ద రామకృష్ణ గౌడ్, మొగిలిగిద్ద ఉపేందర్ గౌడ్ లతోపాటు గాజుల రామారం ప్రకాశం పంతులు నగర్ కు చెందిన తలారి శ్రీనివాస్, చందనగిరి నగర్ కు చెందిన బండి వినయ్ కుమార్ లను ఆరెస్ట్ చేశారు. ఈ కేసు లో సంబంధం ఉన్న ప్రధాన భూకీ సోను పదవిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.



ఇంద్రపాల్ రెడ్డి ని సన్మానిస్తున్న బుద్వేల్ కాంగ్రెస్ నాయకులు

## సామ ఇంద్రపాల్ వెంటే ముస్లిమ్ మైనారిటీలు, అభిమానులు

బుద్వేల్, ఏప్రిల్8(ప్రభాత ఉదయం): మీరు ఏ పార్టీలో ఉన్నా మేము కూడా మీతోనే ఆ పార్టీలోనే ఉంటామంటూ ఉప్పర్ పల్లి పరిసర బస్తీలకు చెందిన ముస్లిం మైనారిటీలు, సామా ఇంద్రపాల్ రెడ్డి అభిమానులు సోమవారం ఆయన ఇంటి వద్దకు వచ్చి సంఘీభావం తెలిపారు. సామ ఇంద్రపాల్ రెడ్డి కు రెండు రోజుల క్రితం బీ ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఆ విషయాన్ని తెలుసుకున్న ఆయన అభిమానులు, అనుచరులు ఉప్పర్ పల్లిలోని సామ ఇంద్రపాల్ రెడ్డి నివాసానికి చేరుకుని మేము మీ వెంటే అంటూ నినాదాలు చేశారు. బుద్వేల్ కు చెందిన కాంగ్రెస్ నాయకుడు కోరని శ్యామ్ తదితరులు సామ ఇంద్రపాల్ రెడ్డిని సన్మానించి కాంగ్రెస్ పార్టీలో చేరాలని విజ్ఞప్తి చేశారు.



## కూకట్ పల్లి సీనియర్ నాయకులు గొట్టేముక్కల పద్మారావుతో పట్నం మహేందర్ రెడ్డి భేటీ

### కాంగ్రెస్‌లోకి రావాలని పిలుపు

కూకట్‌పల్లి, ఏప్రిల్ 8 (ప్రభాత ఉదయం) మాజీ మంత్రి, ప్రస్తుత శాసనమండలి సభ్యులు, పట్నం మహేందర్ రెడ్డి సోమవారం సీనియర్ రాజకీయ నాయకులు గొట్టుముక్కల పద్మారావుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీలోకి రావాల్సిందిగా పద్మారావును ఆహ్వానించారు. ఈ ఆహ్వానానికి గొట్టుముక్కల పద్మారావు సానుకూలంగా స్పందించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, భేటీలో భాగంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ఎన్నికల వ్యూహాలు, జరుగుతున్న పరిణామాలపై సుధీర్ఘంగా చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి , సీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్ , మేకల మైఖేల్ , మహిళా నాయకురాలు దుర్గారాణి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సోషల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

కూకట్‌పల్లి, ఏప్రిల్ 8 (ప్రభాత ఉదయం) మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ కు చెందిన టీం 8 సోషల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి నెల అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఫతెనగర్ వార్డ్ కార్యాలయ ప్రాంగణం లో అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ హాజరయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామయోగి గుప్త, వీరేశం గుప్తా, నాగేశ్వరరావు గుప్తా, సత్యం గుప్తా, వాసు గుప్తా, పుల్లయ్య గుప్తా, సత్యం గుప్తా నాగేశ్వరరావు గుప్తా పాల్గొన్నారు.



తాసిల్దార్ కు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

## అక్రమ నీటి వ్యాపారాన్ని వెంటనే నిలిపివేసి భూగర్భ జలాలను కాపాడండి

### తహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన చంద్రారెడ్డి.

కూకట్‌పల్లి, ఏప్రిల్ 8 (ప్రభాత ఉదయం) పాపిరెడ్డినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి పాపిరెడ్డి నగర్ లో భూగర్భ జలాలు అడుగంటి పోతున్న సందర్భంగా అక్రమ నీటి వ్యాపారం అరికట్టాలని ఆదివారం దీక్ష చేపట్టడం జరిగింది. అదేవిధంగా సోమవారం అక్రమ నీటి వ్యాపారం ఆపి పాపిరెడ్డి నగర్ లో భూగర్భ జలాలు కాపాడాలని వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు , బస్తివాసులతో కలిసి వెళ్లి ఎమ్మార్వో కి మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింలు ముదిరాజ్, సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, అనంత రాములు, కెవి. రాజు మోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి, ధర్మారావు, కన్నారావు, వనం ఆంజనేయులు, హనుమంత రెడ్డి, కనక రెడ్డి, వెంకట్ రెడ్డి, శరత్ రెడ్డి, పాండు గౌడ్, జగదీష్, శోభా రెడ్డి, అరుణ అక్క, పద్మ, మానెమ్మ, లక్ష్మీనారాయణ, చారి, బాల్ రెడ్డి, బస్తీ వాసులు పాల్గొన్నారు.

## రూ.2.21లక్షల నగదు పట్టివేత



కేటిదొడ్డి,ఏప్రిల్8(ప్రభాత ఉదయం)ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పోలీసులు చేపట్టిన వాహన తనిఖీల్లో భాగంగా రూ.2.21 లక్షల నగదును సోమవారం పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపిన వివరాలు.. కేటిదొడ్డి మండలం నందిన్నె చెక్ పోస్టు వద్ద ఎస్సై శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో పోలీసులు చేపట్టిన వాహన తనిఖీల్లో భాగంగా ఒక వాహనంలో ఎలాంటి రసీదు లేని రూ.1 లక్షల 48వేల నగదును, మరో వాహనంలో రూ.73,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసి నగదును జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటికి అప్పగించినట్లు ఎస్పీ తెలిపారు. లెక్కకు మించి నగదును, బంగారాన్ని తరలిస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని అమె తెలిపారు.



ముస్లిం మహిళలకు అభివాదం చేస్తున్న సీనియర్ నాయకులు సామ ఇంద్ర పాల్ రెడ్డి

# ప్రజాహితం కోసం నిరంతరం కృషి చేస్తా

## సీనియర్ నాయకులు సామ ఇంద్రపాల్ రెడ్డి

### సామ ఇంద్రపాల్ రెడ్డికి ముస్లిం మహిళల సంఘీభావం

### ప్రజా సేవలో కొనసాగండి

### ఇంద్రపాల్ రెడ్డికి ముస్లిం మహిళల విజ్ఞప్తి

రాజేంద్రనగర్, ఏప్రిల్ 8(ప్రభాత ఉదయం) ప్రజాహితం కోసం నిరంతరం కృషి చేస్తానని సీనియర్ నాయకులు సామ ఇంద్ర పాల్ రెడ్డి అన్నారు. ఇటీవల భారత్ రాష్ట్ర సమితి పార్టీ రాజీనామా చేసిన సీనియర్ నేత సామ ఇంద్రపాల్ రెడ్డికి ముస్లిం మైనార్టీ మహిళలు సంఘీభావం తెలిపారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లి లో గల ఆయన సగృహానికి రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఏం ఏం పహాడి, సులేమాన్ నగర్, జలాల్ బాబా నగర్ కు చెందిన ముస్లిం మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి మద్దతు పలికారు. గత 20 ఏళ్లుగా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న ఇంద్రపాల్ రెడ్డి ప్రజా సేవలో ఉండాలని మహిళలు విజ్ఞప్తి చేశారు. ప్రతినిత్యం ఏ ఒక్కరికి ఆపద వచ్చినా నేనున్నానంటూ సామ ఇంద్రపాల్ రెడ్డి వెంటనే స్పందిస్తూ అనేక సమస్యల పరిష్కారానికి అండగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా సామ ఇంద్ర పాల్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలహితమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారని భవిష్యత్తులో తన అభిమానుల సమక్షంలో సమీక్షించి రాజకీయ భవిష్యత్తును పెంచుకుంటానన్నారు. ప్రజలు తన పట్ల చూపుతున్న అభిమానాన్ని కి ఎప్పటికి మరవలేనన్నారు.



భక్తులకు అన్నం వడ్డిస్తున్న బిఆర్ఎస్ నాయకులు దత్తు, జైపాల్



క్యూలో నిలబడ్డ భక్తులు

## పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

### బి ఆర్ ఎస్ నాయకులు దత్తు


రాజేంద్రనగర్, ఏప్రిల్ 8(ప్రభాత ఉదయం) పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మైలార్ దేవుపల్లి డివిజన్ భారత రాష్ట్ర సమితి నాయకులు దత్తు అన్నారు. సోమవారం అమావాస్య పురస్కరించుకొని మైలార్ దేవ్పల్లి డివిజన్ పరిధిలోని శ్రీరామ్ కాలనీలో పోచమ్మ గుడిలో పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఆయన నిర్వహించారు. ప్రతి అమావాస్యకు స్థానిక భక్తులకు అన్నదానం చేస్తామన్నారు. ఈ సందర్భంగా దత్తు మాట్లాడుతూ... ఆధ్యాత్మిక చింతనతో ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు.

## మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలి

### మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్చార్జిగా నియమించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు: ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్



కూకట్‌పల్లి, ఏప్రిల్ 8 (ప్రభాత ఉదయం) నా పై నమ్మకంతో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్చార్జిగా నియమించినందున ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గే కి ,రాహుల్ గాంధీ కి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకత్వానికి ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ ఈ పదవి నాకు కట్టిపెట్టినందున మల్కాజ్గిరి అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలియజేస్తూ గత ఎన్నికల్లో ఇదే పార్లమెంట్ నియోజకవర్గం నుండి రేవంత్ రెడ్డి ని గెలిపించి చట్ట సభలకు పంపి వారి గలాన్ని విప్పి ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏర్పాటు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో పథకాలను మన ముందుకు తీసుకొస్తున్నారని అన్నారు. అదేవిధంగా పట్నం సునీత మహేందర్ రెడ్డి ని గెలిపించుకున్నట్లు అయితే మన ప్రాంతం అభివృద్ధి చేస్తూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు సులువుగా చేరే విధంగా సునీత మహేందర్ రెడ్డి కృషి చేస్తారని గొల్ల జాన్ తెలిపారు.



## ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు

### జిల్లా ఎస్పీ రితిరాజ్

గద్వాల,ఏప్రిల్ 8(ప్రభాత ఉదయం)ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ను సోమవారం జిల్లా ఎస్పీ రితిరాజ్ జిల్లా పోలీస్ కార్యాలయం లో నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 7 మంది బాధితుల ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించి బాధితుల సమస్యల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులలో అస్తి పంపకాలు చేయనందున కొడుకులు బయ బ్రాంతులకు గురి చేస్తున్నారు అని ఒక పిర్యాదు, పొలం బాటకు సంబందించి ఒక పిర్యాదు, అక్రమంగా భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు అనీ ఒక పిర్యాదు, ప్రేమ పెళ్లి చేసుకున్న తమకు పోలీస్ భద్రతా కావాలని ఒక పిర్యాదు, భార్య భర్తల మధ్య గొడవకు సంబందించి ఒక పిర్యాదు , ఇతర అంశాలకు సంబంధించిన సమస్యలపై వచ్చిన బాధితుల ఫిర్యాదులను ఎస్పీ పరిశీలించారు.ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత ఎస్సై లను, సీ.ఐ లను జిల్లా ఎస్పీ ఆదేశించారు. కుటుంబ తగాదాలకు సంబందించి వెంటనే కౌన్సిలింగ్ నిర్వహించాలని మరియు సివిల్ వివాదాలను కోర్టు లలో పరిష్కరించుకునేల బాధితులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు.



శంషాబాద్ విద్యుత్ ఏ డి ఈ కార్యాలయంలో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న సిజిఎం ఆనంద్

## ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయి

### విద్యుత్ ఆర్ఆర్ జోన్ సిజిఎం ఆనంద్

### శంషాబాద్ ఏ డి ఈ కార్యాలయంలో ముస్లిం ఉద్యోగులకు ఇఫ్తార్ విందు

శంషాబాద్, ఏప్రిల్ 8(ప్రభాత ఉదయం) ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రత్యేకగా నిలుస్తాయని టి ఎస్ ఎస్ పి డి సి ఎల్ ఆర్ ఆర్ జోన్ సిజిఎం ఆనంద్ అన్నారు. సోమవారం శంషాబాద్ లోని విద్యుత్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం ఆవరణలో ఏ డి ఈ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యుత్ ముస్లిం ఉద్యోగుల కోసం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఆయన సూపరింటెంట్ ఇంజనీర్లు ఎల్ గోపయ్య, పి వెంకన్న, రాజేంద్రనగర్ విద్యుత్ డి ఈ పి రత్నాకర్ రావు, కందుకూరు డి ఈ రాజారాంరెడ్డి, ప్రొటెక్షన్ సెల్ డి ఈ భాస్కరరావు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు ఈశ్వర్ ప్రసాద్, సత్యనారాయణ, అసిస్టెంట్ ఇంజనీర్లు తాజుద్దీన్ బాబా, అప్సర్ భాష ల తో కలిసి ఆయన ఇఫ్తార్ విందు లో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా సిజిఎం ఆనంద్ మాట్లాడుతూ... అన్ని మతాల సారాంశం ఒకటేనని ముస్లిం సోదరులు కఠోర దీక్షతో నెలరోజులపాటు ఉపవాస దీక్షలు నిర్వహించటం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్ మ్యాన్ లు, కాంట్రాక్టర్ వాసుదేవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్.. పొంచి ఉన్న ప్రమాదం



గద్వాల, ఏప్రిల్ 8(ప్రభాత ఉదయం)కేటిదొడ్డి మండలం చింతలకుంట గ్రామంలో రోడ్డు పక్కన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కింద భాగంలో ఉండటంతో ఎప్పుడు ఏమి జరుగుతుందో అని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. దిమ్మెను నిర్మించి ఎవరికి అందనంత ఎత్తులో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయాలి కాని విద్యుత్ అధికారులు నేల పైనే విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయడం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. చింతలకుంట గ్రామంలో ప్రభుత్వ పాఠశాల సమీపంలో భూమి పైనే ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్ లు చిన్నపిల్లలు కాని మూగజీవాలకు అందేటంతా ఎత్తులో ఏర్పాటు చేయడంతో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ల చుట్టు రక్షణ కవచంలా ఉండేందుకు కంచెలను నిర్మాణం చేయకపోవడం మూలంగా ప్రమాదకరంగా మారిపోతున్నాయని గ్రామస్తులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ అ ధికారులు బిల్లులు వసూలుపై ఉన్న శ్రద్ధ సమస్యలు పరి ష్కరించడంలో లేదని గ్రామ ప్రజలు మండి పడుతున్నారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే పాపన పోలేదు. వెంటనే విద్యుత్‌శాఖ అధికారులు ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేసి దాని ఎత్తు పెంచాలని గ్రామస్తులు కోరారు.

# ఐపీఎల్ 2024లో కేకేఆర్‌కు తొలి ఓటమి

## చెన్నై ఆల్ రౌండ్ షో..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 22వ మ్యాచ్ లో కోల్ కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్ లో అద్భుతమైన ఆటతో జోరుమీదున్న కేకేఆర్ కు షాకిచ్చింది చెన్నై. బ్యాటింగ్, బౌలింగ్ లో రాణించి మరో విజయాన్ని అందుకుంది ఎంఎస్ ధోని టీమ్. చెపాక్ లో జరిగిన ఈ మ్యాచ్ లో రవీంద్ర జడేజా బంతితో మ్యాజిక్ చేశాడు. అలాగే, తుషార్ దేశ్ పాండే అద్భుతమైన బౌలింగ్ లో కేకేఆర్ ను దెబ్బతీశాడు. జడేజా,దేశ్ పాండేలు చెరో మూడు వికెట్లు తీసుకున్నారు. చెన్నైలో జరిగిన 22వ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. కోల్‌కతా నైట్ రైడర్స్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024లో తొలి ఓటమిని చవిచూసింది. 17.4 ఓవర్లలోనే టార్గెట్ ను ఛేదించింది. తొలుత బ్యాటింగ్ చేసిన కేకేఆర్ 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 137 పరుగులు మాత్రమే చేసింది. లక్ష్య ఛేదనలో తుషార్ దేశ్‌పాండే, రవీంద్ర జడేజా, రుతురాజ్ గైక్వాడ్ సూపర్ కింగ్స్ తరపున అద్భుతమైన ఆటతో ఈ మ్యాచ్ లో సూపర్ స్టార్లుగా నిలిచారు. మ్యాచ్ ప్రారంభం నుంచే కేకేఆర్ కు కష్టాలు మొదలయ్యాయి. ఆట మొదటి బంతికే ఫిలిప్ సాల్ట్ వికెట్ ను కోల్పోయింది. ఆ తర్వాత సునీల్ నరైన్ (27), అంగ్రిక్ష్ రఘువంశీ (24) ఇన్నింగ్స్ లతో పవర్ ప్లే లో 56 పరుగులు అందించారు. ఆ తర్ఆవత కొద్ది సేపటికే చెన్నై బౌలర్లు విజృంభించాడు. నరైన్ ను రవీంద్ర జడేజా పెవిలియన్ కు పంపాడు. అదే ఓవర్ లో రఘువంశీని కూడా ఔట్ చేశాడు. ముస్తాఫిజూర్ రెహ్మాన్ బౌలింగ్ లో శ్రేయాస్ అయ్యర్ 34 పరుగుల వద్ద ఔట్ అయ్యాడు. దీంతో కేకేఆర్ ఇన్నింగ్స్ దాదాపు ముగిసింది. ఆ తర్వాత వచ్చిన ప్లేయర్లు ఎవరూ పెద్దగా పరుగులు చేయకుండానే వికెట్లు సమర్పించుకున్నారు. దీంతో కోల్ కతా టీమ్ 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 137 పరుగులు చేసింది. ఈజీ టార్గెట్ ను ఛేదించే సమయంలో సీఎస్కే పెద్దగా ఇబ్బంది పడలేదు. రచిన్ రవీంద్ర (15), గైక్వాడ్ (67) 27 పరుగులు జోడించారు. చెన్నై కెప్టెన్ గైక్వాడ్, డారిల్ మిచెల్ (25) తో కలిసి 70 పరుగుల భాగస్వామ్యంతో చెన్నైని గెలుపు ముంగిటకు చేర్చారు. మిచెల్ ఔట్ అయిన తర్వాత క్రీజులోకి వచ్చిన శివమ్ దూబే (28) ధనాధన్ ఇన్నింగ్స్ తో చెన్నైకి విజయాన్ని అందించాడు. ఈ మ్యాచ్ లో జడేజా, తుషార్ దేశ్ పాండేలు కేకేఆర్ ను తమ బౌలింగ్ తో చెడుగుడు ఆడుకున్నారు. జడ్డూ భాయ్ ఒకే ఓవర్ లో రెండు వికెట్లు తీసి కోల్ కతాకు షాక్ ఇచ్చాడు. మొత్తంగా 4 ఓవర్ల తన బౌలింగ్ తో 3 వికెట్లు తీసుకున్నాడు. దీంతో కేకేఆర్ పై 22 వికెట్లు సాధించాడు. అలాగే, తుషార్ దేశ్ పాండే సైతం కేకేఆర్ ను తీవ్రంగా ఇబ్బంది పెట్టాడు. దేశ్‌పాండే నాలుగు ఓవర్లలో 3 వికెట్లు తీసుకున్నాడు. ముస్తాఫిజుర్ రెహ్మాన్ కూడా చెన్నై విజయంలో కీలకపాత్ర పోషించాడు. నాలుగు ఓవర్లలో 2 వికెట్లు సాధించాడు. దీంతో ఐపీఎల్ 2024లో అత్యధిక వికెట్లు తీసుకున్న బౌలర్ గా నిలిచాడు. 4 మ్యాచ్ లలో 14.22 సగటుతో 9 వికెట్లు పడగొట్టాడు.



### రుతురాజ్ గైక్వాడ్ హాఫ్ సెంచరీ..

రుతురాజ్ గైక్వాడ్ ఈ మ్యాచ్ లో కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడి జట్టుకు విజయాన్ని అందించాడు. గైక్వాడ్ 58 బంతుల్లో 9 ఫోర్లతో 67 పరుగులతో నాటౌట్ గా నిలిచాడు. చెన్నై కెప్టెన్ గా అతనికి ఇది తొలి హాఫ్ సెంచరీ. మొత్తంగా ఐపీఎల్ కెరీర్ లో గైక్వాడ్ కు 15వ ఐపీఎల్ అర్ధశతకం కాగా, స్టార్ బ్యాటర్ నైట్ రైడర్స్‌పై తన మూడవ అర్ధ సెంచరీని నమోదు చేశాడు. అలాగే, కేకేఆర్ పై 300 పరుగులు పూర్తిచేశాడు.



# హార్దిక్ పాండ్యాకు గాయం..

## బౌలింగ్‌కు దూరం!

ఐపీఎల్ 2024 సీజన్‌లో ముంబై ఇండియన్స్ తొలి విజయాన్ని నమోదు చేసింది. ఆదివారం (ఏప్రిల్ 07) ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన ముంబై ఇండియన్స్ 29 పరుగుల తేడాతో విజయం సాధించింది.ముంబై నిర్దేశించిన 234 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 205 పరుగులు మాత్రమే చేసింది. ముంబై నుంచి రోహిత్ శర్మ (49), ఇషాన్ కిషన్ (42), కెప్టెన్ హార్దిక్ పాండ్యా (39), టిమ్ డేవిడ్ (45), రొమారియో షెపర్డ్ (39) అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. హ్యాట్రిక్ పరాజయాలతో డీలా పడిన ముంబై ఇండియన్స్ కు ఢిల్లీపై విజయం భారీ ఊరట నిచ్చింది. ముంబై ఇండియన్స్ అద్భుత ప్రదర్శన చేసినప్పటికీ, ఆ జట్టు అభిమానుల్లో ఒక సందేహం మెదులుతోంది. అదేంటంటే.. హార్దిక్ పాండ్యా మళ్లీ గాయపడ్డాడా? ఈ కారణంతోనే ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచులో పాండ్యా బౌలింగ్ చేయలేదనే అనుమానాలు తలెత్తుతున్నాయి. గతేడాది వన్డే ప్రపంచకప్ 2023లో హార్దిక్ పాండ్యా గాయపడ్డాడు. కొన్ని నెలల పాటు క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. అతను నేరుగా %ఖ్రూూ% 2024లో తిరిగి వచ్చాడు. అయితే ఢిల్లీతో మ్యాచ్ కు ముందు బౌలింగ్ వేసిన పాండ్యా ఆదివారం నాటి మ్యాచ్ లో మాత్రం అసలు ఒక్క ఓవర్ కూడా వేయలేకపోయాడు. దీంతో పాండ్యా గాయపడ్డాడనే అనుమానాలు తలెత్తుతున్నాయి. అయితే దీనిపై క్లారిటీ ఇచ్చాడు ముంబై కెప్టెన్. 'నేను బాగానే ఉన్నాను. సరైన సమయంలో బౌలింగ్ చేస్తాను. ఆదివారం మ్యాచ్ లో అంతా బాగానే జరిగింది. అందుకే బౌలింగ్ చేయలేదు' అని మ్యాచ్ అనంతరం హార్దిక్ పాండ్యా అన్నాడు. ముంబై ఇండియన్స్ విజయంలో నిజమైన హీరో రొమారియో షెపర్డ్. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. చివరి 10 బంతుల్లో 39 పరుగులు చేశాడు. దీంతో ముంబై ఇండియన్స్ స్కోరు 234కి చేరింది. రొమారియో షెపర్డ్ మొత్తం నాలుగు సిక్సర్లు, రెండు ఫోర్లు బాదాడు.



# 'వ్యక్తిగత ప్రదర్శన ముఖ్యం కాదు..'

## డ్రెస్సింగ్ రూమ్‌లో రోహిత్ శర్మ స్పీచ్..!

హార్దిక్ పాండ్యా కెప్టెన్సీలో ముంబై ఇండియన్స్ ఐపీఎల్ 2024లో తొలి విజయాన్ని సాధించింది. 29 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్?ను ఓడించి గెలుపు రుచి చూసింది. ఈ సీజన్?లో ముంబై ఇండియన్స్?కు రోహిత్ శర్మ కెప్టెన్‌గా లేనప్పటికీ.. అతనిలో నాయకత్వ స్ఫూర్తి ఇప్పటికీ కనిపిస్తుంది. మ్యాచ్ గెలిచిన తర్వాత డ్రెస్సింగ్ రూమ్?లో రోహిత్ శర్మ స్పీచ్ ఇచ్చాడు. ఈ మ్యాచ్‌లో రోహిత్ 27 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 49 పరుగులు చేశాడు. కాగా.. ముంబై ఇండియన్స్ బ్యాటర్లు చెలరేగడంతో 234 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఆ తర్వాత లక్ష్యచేధనలో ఢిల్లీ క్యాపిటల్స్ 205 పరుగులు మాత్రమే చేసింది. ఈ సీజన్ నుంచి ముంబై కొత్త సంప్రదాయానికి తెరతీసింది. మ్యాచ్‌లో రాణించిన ఆటగాళ్లను ప్రోత్సహించేందుకు స్పెషల్ అవార్డులను అందిస్తోంది. ఈ క్రమంలో మాజీ కెప్టెన్ రోహిత్ శర్మకు మెడల్ ను అందజేశారు. బ్యాటింగ్ కోచ్ కీరన్ పొలార్డ్ రోహిత్‌కు బ్యాడ్జ్ బహుమతిగా ఇచ్చాడు. అనంతరం రోహిత్ శర్మ మాట్లాడుతూ.. 'ఇది అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన అని నేను అనుకున్నాను. ఇలాంటి ప్రదర్శన మొదటి ఆట నుండి మేమంతా ప్రయత్నిస్తున్నాము. వ్యక్తిగత ప్రదర్శనలు పరిగణనలోకి తీసుకోవద్దని సమిష్టిగా రాణిస్తే భారీ స్కోరు సాధ్యమేనన్నాడు. మనం అలాంటి లక్ష్యాన్ని సాధించగలమని ఈ విజయంది చూపిస్తుంది. మనం చాలా రోజులుగా మాట్లాడుకుంటుంది దీని గురించే కదా.. ప్రతి ఒక్కరు తమ వంతు సహకారాన్ని అందిస్తే లక్ష్యాన్ని చేరుకోగలం బ్యాటింగ్ కోచ్, కెప్టెన్ మన నుంచి ఆశిస్తున్నది ఇదే.' అని రోహిత్ శర్మ అన్నాడు. కాగా.. రోహిత్ శర్మ మాట్లాడిన ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

# మంచు కన్నప్పలో ప్రభాస్ కీ రోల్

టాలీవుడ్ నటుడు మంచు విష్ణు హీరోగా వస్తున్న తాజా చిత్రం 'కన్నప్ప' . మోహన్ బాబు నిర్మాణంలో వస్తున్న ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అత్యంత భారీ బ్జడెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది. రీసెంట్‌గా మహాశివరాత్రి కానుకగా ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ కూడా వదిలారు మేకర్స్. ఈ ఫస్ట్ లుక్‌లో విష్ణు జలపాతం నుంచి ఎంట్రీ ఇస్తూ.. బాణంను ఎక్కుపెట్టినట్లు కనిపిస్తున్నాడు. ప్రస్తుతం ఈ పోస్టర్ వైరల్ అవుతుండగా.. తాజాగా మూవీకి సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో ఇప్పటికే మోహన్‌లాల్, మోహన్‌బాబు, ప్రభాస్ వంటి అగ్ర తారలు భాగమవుతున్న విషయం తెలిసిందే. తాజాగా మరో అగ్రహీరో ఈ సినిమాలో నటించబోతున్నాడు. బాలీవుడ్ స్టార్ నటుడు అక్షయ్ కుమార్ ఈ సినిమాలో కీలక పాత్రలో నటించ నున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై మేకర్స్ నుంచి ప్రకటన రావాల్సి ఉంది. ఇటీవల న్యూజిలాండ్‌లో లాంగ్ షెడ్యూల్ పూర్తి చేసుకున్న చిత్ర బృందం ఇండియాకు తిరిగొచ్చింది. తాజా సమాచారం ప్రకారం ఏప్రిల్‌లో మొదలయ్యే తాజా షెడ్యూల్‌లో ప్రభాస్ జాయిన్ కాబోతున్నట్లు తెలిసింది.







# పుష్ప-2 నుంచి అల్లు అర్జున్ గెటప్ విడుదల

## బర్త్‌డే బాయ్ బన్నీ..వెల్లువెత్తిన విషెస్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు సోషల్ మీడియా వేదికగా అభిమానులు, సినీ ప్రముఖులు బర్త్ డే విషెస్ తెలిపారు. ఇప్పటికే టాలీవుడ్ అగ్ర నటుడు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ కూడా పుట్టినరోజు శుభాకాంక్షలు బావ అంటూ బన్నికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపాడు. తాజాగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అల్లు అర్జున్‌కు ఎక్స్ వేదికగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపాడు.హ్యాపీ బర్త్ డే బన్నీ.. జాతీయ అవార్డుగ్రహీత, చక్కటి అభినయ కౌశలం కలిగిన కథానాయకుడు అల్లు అర్జున్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. భవిష్యత్తులో బన్నీ మరిన్ని పురస్కారాలు, విజయాలు అందుకోవాలని ఆకాంక్షిస్తున్నాను అంటూ పవన్ కళ్యాణ్ తెలిపాడు. నేడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు. ఈ సందర్భంగా సినీ ప్రముఖులతో పాటు పలువురు సెలబ్రిటీలు బన్నికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అయితే అల్లు అర్జున్ నటిస్తున్న పాన్ ఇండియా మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ పుష్ప.. ది రూల్. ఈ సినిమాకు లెక్కల మాస్టార్ సుకుమార్ దర్శకత్వం వహిస్తుండగా.. కన్నడ భామ రష్మిక మందన్నామరోసారి ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ సినిమా నుంచి నేడు బన్ని బర్త్ డే కానుకగా టీజర్ విడుదల చేయనున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు. గంగమ్మ తల్లి జాతరలో అమ్మవారి గెటప్ లో అల్లు అర్జున్ ఫైట్ సీన్‌తో ఫుల్ యాక్షన్ ప్యాక్ట్‌డ్‌గా సాగింది ఈ టీజర్. సోమవారం అల్లు అర్జున్ పుట్టినరోజు పురస్కరించుకుని చిత్రబృందం స్పెషల్ సర్‌ప్రైజ్ ఇచ్చింది. 'పుష్ప ది రూల్' టీజర్ విడుదల చేసింది. సినిమాలో కీలకంగా సాగే జాతర సన్నివేశాలతో ఇది సిద్ధమైంది. మాస్ అవతార్‌లో బన్నీ లుక్స్, యాక్షన్ సన్నివేశాలు ఈలలు వేయించేలా ఉన్నాయి. ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో సాగే కథతో తెరకెక్కిన చిత్రం 'పుష్ప ది రైజ్'. 2021లో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. ఎర్రచందనం కూలీ నుంచి స్మగ్లింగ్ సిండికేట్‌కు నాయకుడిగా పుష్ప ఎలా ఎదిగాడని మొదటి భాగంలో చూపించారు. మరి, సిండికేట్‌కు లీడర్ అయ్యాక పుష్పకు ఎదురైన సవాళ్లు ఏమిటి? మంగళం శ్రీను, భన్వర్ సింగ్ షెకావత్, దాక్షాయణి నుంచి ఎలాంటి ప్రమాదం పొంచి ఉందనే అంశాలతో 'పుష్ప ది రూల్' సిద్ధం కానున్నట్లు తెలుస్తోంది. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై ఇది నిర్మితమవుతోంది. దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు అందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ తెరకెక్కిస్తున్న సీక్వెల్ ప్రాజెక్టులో కన్నడ భామ రష్మిక మందన్నామరోసారి ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. శ్రీవల్లిగా డీగ్లామరైజ్‌డ్ రోల్‌లో కనిపించనుంది . పార్టు 2లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# ఐపీఎల్‌లో ఇండియా క్రికెటర్లదే హవా..



ఐపీఎల్ 2024లో ఇండియా క్రికెటర్లదే హవా కొనసాగుతోంది. ఇప్పటివరకు 21 మ్యాచ్ లు జరగ్గా.. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో ఇండియా క్రికెటర్లు సత్తా చాటుతున్నారు. బ్యాటింగ్ లో విరాట్ కోహ్లీ 316 పరుగులతో మొదటి స్థానంలో ఉన్నాడు. ఆ తర్వాత సాయి సుదర్శన్ (191), రియాన్ పరాగ్ (185), శుభ్ మన్ గిల్ (183), సంజూ శాంసన్ (178)పరుగులతో టాప్ లో కొనసాగుతున్నారు.అటు బౌలింగ్ లోనూ ఇండియా క్రికెటర్ల హవా కొనసాగుతోంది. రాజస్థాన్ రాయల్స్ కు చెందిన స్పిన్ బౌలర్ యుజ్వేంద్ర చాహల్ 8 వికెట్లు తీసి మొదటి స్థానంలో ఉన్నాడు. ఖలీల్ అహ్మద్ 7, మోహిత్ శర్మ 7 వికెట్లతో టాప్ -3లో ఉన్నారు. కాగా.. టీ20 వరల్డ్ కప్ ముందు ఇండియాకు కలిసొచ్చే అంశమే. కోట్లు కుమ్మరించిన విదేశీ బౌలర్లు ఈ సీజన్ లో ఇప్పటివరకు పెద్దగా రాణించలేదు. మరీ ముఖ్యంగా మిచెల్ స్టార్క్?కు రూ. 24.75 కోట్లకు కేకేఆర్ కొనుగోలు చేసింది. కానీ.. అతను అనుకున్న స్థాయిలో ఆకట్టుకోలేకపోయాడు.మరోవైపు.. బ్యాటింగ్ విభాగంలో విదేశీ ప్లేయర్లు రాణిస్తున్నప్పటికీ, బౌలింగ్ లోనే ఇంకా సత్తా చాటలేకపోతున్నారు. కాగా.. ఇన్ని కోట్లు పెట్టి కొనుగోలు చేసిన ప్లేయర్లపై ఇప్పటికే విమర్శల సునామీ మొదలైంది. అయితే.. ఇప్పుడే మ్యాచ్ లు ముగియలేదు. వాళ్లు ఫాంలోకి రావడానికి ఇంకొద్దిగా సమయం పడుతుందని క్రికెట్ ఎక్స్ పర్ట్స్ చెబుతున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.